రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



రిపోర్టర్లు కావలెను

పాఠమ్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 93 ఎడిటర్ :పెనుగొండ సతీష్ మంగళవారం 18 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 17 : సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో

2 లో



సౌదీ ప్రమాద బస్సు ఘటనపై

# రేవంత్ దిగ్భ్రాంతి

- వెంటనే వివరాలు సేకరించాలని సిఎస్‌కు ఆదేశం
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్17 : సౌదీ అరేబియా సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సీఎం వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డిని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని మీడియాలో వార్తలు వచ్చాయని.. ఈ ఘటనలో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఘటనలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారో వెంటనే తెలుసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబసీ అధికారులతో మాట్లాడాలని అధికారులకు

2 లో

# బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- పిసిసి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 17 : బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు

2 లో

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

- జూబ్లీహిల్స్ ఫలితమే నిదర్శనం
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- మిర్యాలగూడలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్

(ఆకాంక్ష న్యూస్)

మిర్యాలగూడ,నవంబర్17 : మరో 15 ఏళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్సే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ఇది రుజువైందని చెప్పారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి వద్ద రింగురోడ్డు పనులకు మరో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఒక పార్టీకి డిపాజిట్ గల్లంతైందని.. మరో పార్టీ కుటుంబ కలహాలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అన్ని సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తున్నామన్నారు. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారి ద్వారా అన్నిరంగాల్లో మరింత

2 లో



డిసెంబర్ రెండోవారంలో

# స్థానిక ఎన్నికలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం

హైదరాబాద్, నవంబర్ 17 : స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మరోవైపు సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కేబినెట్ నిర్ణయించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీకి పంపించాలని సూచించింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం.. అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించింది. బిసి రిజర్వేషన్ల వ్యవహారంతో ఆగిపోయిన స్థానిక సంస్థల ఎన్నికలను

2 లో

# ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్17: పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ

2 లో

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఎనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
- కేంద్ర,రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)



వరంగల్,నవంబర్17 : వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెలకొంది. తీసిన పత్తిని అమ్ముకోలేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ

2 లో

# బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

- మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా
- జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు
- కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ ఈటెల రాజేందర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్ 17 :ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా.. అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని

2 లో

# అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

## హైదకోర్టు ఆదేశాలతో హైడ్రా చర్యలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 17 : భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపారు. అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో గచ్చిబౌలిలో సోమవారం భారీ కూల్చివేతలు చేపట్టారు. ఎఫ్‌సీఐ లే అవుట్‌లో అక్రమంగా నిర్మించిన సంధ్యా

2 లో

# తెలంగాణ పోలీసుల కృషి అభినందనీయం

## - సజ్జన్నార్‌ను కలిసి అభినిందంచిన నాగార్జున

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్17 : పైరసీని అరికట్టేందుకు తెలంగాణ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని ప్రముఖ సినీనటుడు నాగార్జున అన్నారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్‌తో సినీ ప్రముఖుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. డిజిటల్ అరెస్ట్ గురించి నాగార్జున మాట్లాడుతూ తమ కుటుంబంలోనూ ఒకరిని సుమారు రెండు రోజులుపాటు నిర్బంధించారని తెలిపారు. పోలీసులకు సమాచారం ఇచ్చేలోపు వారు తప్పించుకున్నారన్నారు. తెలంగాణ పోలీసులకు అభినందనలు. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన తర్వాత చెన్నై నుంచి నా స్నేహితుడు ఫోన్ చేసి ఇక్కడ మేం చేయలేనిది అక్కడ మీరు చేశారన్నాడు. కేవలం రూ.20కోట్ల కోసం నిందితులు ఇదంతా చేయడం లేదు. పైరసీ వెనుక అంతర్జాతీయ ముఠా ఉంది. 50లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా వారికి చేరింది. ఇది బిగ్ ట్రాప్. ఉచితంగా సినిమాలు చూపించాలనేది వారి ఉద్దేశం కాదు. దీనిలో రూ.వేల కోట్లు దోచేసే పెద్ద ప్లాన్ ఉంటుంది. సినిమాలు ఫ్రీగా చూస్తున్నామని అనుకోవద్దు.. దాని వెనుక ఉన్న పెద్ద మోసాన్ని గమనించాలని నాగార్జున అన్నారు. తెలంగాణ పోలీసులు సినీ పరిశ్రమకు చెందిన వారి పరిస్థితి మరికొంత మెరుగుపడేలా చేశారని నిర్మాత సురేశ్‌బాబు అన్నారు. పైరసీ సినిమాలు చూడొద్దని.. ఏదీ ఉచితంగా రాదని చెప్పారు. మన డేటా వారి వద్ద ఉండటంతో ఎన్నో నేరాలకు పాల్పడతారన్నారు. ఉచితంగా సినిమా చూడటం వల్ల ఇవన్నీ జరుగుతాయని సురేశ్‌బాబు అన్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసుల కృషి అభినందనీయం

## - అభినందించిన హోం స్పెషల్ సెక్రటరీ ఆనంద్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 17 : ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి ని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. పోలీసులకు దమ్ముంటే తనను పట్టుకోవాలని కొన్ని రోజుల ముందు ఇమ్మడి రవి సవాల్ చేశాడు. ఆయన కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇమ్మడి రవి అరెస్ట్‌పై తెలంగాణ రాష్ట్ర హోం శాఖ స్పెషల్ సీఎస్ సీవీ ఆనంద్ స్పందించారు. రవి అరెస్ట్‌పై సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీవీ ఆనంద్ ట్వీట్ పెట్టారు. దమ్ముంటే పట్టుకోండి అన్నోడిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారని సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు అభినందనలు తెలిపారు. ఇమ్మడి రవిని పట్టుకోవడానికి జూన్ నుంచి సైబర్ క్రైమ్ టీమ్ రేయింబవళ్లు కష్టపడిందని ప్రశంసించారు. రవిని తప్పా ఈ పైరసీకి సంబంధించిన వాళ్లందరినీ పట్టుకుందని గుర్తుచేశారు. దమ్ముంటే పట్టుకోండని పోలీసులకు సవాలు విసిరి, బెదిరించిన వ్యక్తిని ఇప్పుడు అరెస్టు చేశారని కొనియాడారు. డీసీపీ కవిత, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు సీవీ ఆనంద్.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టుల బంగారం బిస్కెట్ల పట్టివేత

## ఇస్త్రీ పెట్టెలో దాచి తెస్తుండగా గుర్తించిన అధికారులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 17 : విమానాశ్రయంలో ఓ ప్రయాణీకుడిని అనుమానించి తనిఖీ చేయగా బంగారం బిస్కట్లు బయటపడ్డాయి. బయటకు వస్తున్న అతడిపై అనుమానం వచ్చిన ఎయిర్ పోర్ట్ సిబ్బంది.. అతడి లగేజీ చెక్ చేశారు.. ఎమి దొరకలేదు.. మళ్లీ అనుమానంతో మరో సారి గట్టిగానే తనిఖీలు చేపట్టారు.. దీంతో అసలు విషయం బయటపడింది. ఇస్త్రీ పెట్టెలో లక్షల విలువైన బంగారాన్ని చూసిన ఎయిర్ పోర్ట్ అధికారులు నోరు వెళ్లబెట్టారు. ఇస్త్రీ పెట్టెలో ఏకంగా రూ.1.55 కోట్ల విలువైన బంగారం దాచడంతో ..అక్కడున్న వాళ్లంతా అవాక్కయ్యారు. ఈ ఘటన శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో జరిగింది. వైఎస్ఆర్ కడప జిల్లా పొద్దుటూర్‌కు చెందిన ఓ వ్యాపారి ఇటీవల షార్జాకు వెళ్లాడని అధికారులు వెల్లడించారు. అయితే అతడు షార్జా నుంచి 1200 గ్రాముల బరువున్న 11 బంగారం బిస్కెట్లను తీసుకొచ్చాడు. ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారుల చెకింగ్స్ నుంచి తప్పించుకోగలిగాడు. అయినప్పటికి గ్రీన్ ఛానల్ నుంచి బయటకు వెళ్లిపోతున్న టైంలో తమకు అడ్డంగా దొరికిపోయాడని అధికారులు చెప్పుకొచ్చారు. దొరికిన బంగారాన్ని స్వాధీనం చేసుకుని.. నిందితుడితో పాటు.. మరో వ్యక్తిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ బంగారం ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన మరో వ్యక్తి కోసం తీసుకువచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

# బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

మొదటి పేజీ తరువాయి

ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్‌తో అధికారం లోకి రాలేమని.. కులం, మతం పునాది మీద రాజకీయాలు శాశ్వతంగా నడవవన్నారు. 'నారాయణఖేడ్, పాలేరు హుజూర్నగర్, నాగార్జున సాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అన్నిటిలో అధికార పార్టీ గెలిచింది. కేసీఆర్ అహంకారం అణచడానికి దుబ్బాకలో బీజేపీని గెలిపించారు. అన్యాయానికి న్యాయానికి.. ఆత్మగౌరవానికి అహంకారానికి.. ధర్మానికి అధర్మానికి జరిగిన హుజురాబాద్ ఎన్నికల్లో ధర్మం గెలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా కేసీఆర్ వచ్చి దళితబంధు ప్రకటించినా గెలవలేకపోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే.. 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టీ మరీ గెలిచారు. కేసీఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు. కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ లో వచ్చిన ఓట్లు 3016. దుబ్బాకలో, మునుగోడు డిపాజిట్ కోల్పోయింది. మరి డిపాజిటు కోల్పోయిన పార్టీ మొన్న ఎలా అధికారంలోకి వచ్చింది. ఒక్క బై ఎలక్షన్ ఓడిపోగానే బీజేపీ పని అయిపోతుందా?. రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరు' అని ఎంపీ ఈటల అన్నారు. 'బీహార్ ఎన్నికలు ఒక ప్రభంజనం. ఒళ్ళు వంచి పని చేస్తే విజయం మనదే. కార్యకర్తలు, నాయకులు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు చూసి బాధపడకండి. భవిష్యత్తు మనదే. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం అందరం బాధ్యత తీసుకుంటున్నాం.ప్రజలకు సేవ చేయడం వల్లనే దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తున్నారు.ఒకాయన అధికారం పోతుందని, ఇంకొకరు సానుభూతితో పోటీ పడ్డారు. నా వ్యక్తిగత అభిప్రాయం.. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్ తో అధికారంలోకి రాలేము. బీహార్లో మాకు ఇన్ని సీట్లు వచ్చాయి అంటే అందరి మద్దతు ఉంది. ట్రిపుల్ తలాక్ లాంటివి పని చేసాయి. మా సర్ సంగ్ చాలక్ ఒక గొప్ప మాట చెప్పారు.. ఒక జాతిని విస్మరించి దేశాన్ని నిర్మాణం చేయలేమని చెప్పారు.

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్దతు ధర రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు. రైతుల కు మద్దతు ధర కోసం బీఆర్ఎస్ నిరసనకు దిగుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపొందారని.. నీళ్లు బంద్ చేస్తాం, పెన్షన్లు బంద్ పెడతామని బెదిరించారని మరో బీఆర్ఎస్ నేత రాజయ్య ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని వ్యాఖ్యలు చేశారు. పత్తి రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దొంగే దొంగా అన్నట్టుగా రేవంత్ పాలన ఉందనిమండిపడ్డారు. పత్తి కొనుగోళ్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పత్తిని పండించిన తెలంగాణ రైతన్నలు, నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మార్కెట్ యార్డుల్లో పడిగాపులు పడుతున్నారని చెప్పారు. కళ్ల ముందే పండించిన పత్తి ఈ చలికాలపు తేమకు పాడవుతోంటే ఆదుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేమో మొద్దు నిద్ర నటిస్తున్నాయని మండిపడ్డారు. నెల రోజుల్లో 28 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యం కాగా కేవలం 1.12 లక్షల టన్నుల పత్తి కొనుగోలు చేశారంటేనే రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ళ సంక్షోభానికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు. తేమశాతం, కపాస్ మొబైల్ యాప్ రిజిస్ట్రేషన్, మిల్లుల గ్రేడింగ్ అంటూ కుంటి సాకులతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు నిరాకరిస్తుంటే, దానికి జిన్నింగ్ మిల్లుల అవినీతి తోడై రైతన్న నడ్డి విరుస్తున్నాయని చెప్పారు. మద్ధతు ధర దొరకక, మధ్య దళారులకు తెగనమ్ముకుని రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు వెంటనే పత్తి కొనుగోలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# అక్రమంగా నిర్మించిన సంధ్యా కన్వెన్షన్ కూల్చివేత

మొదటి పేజీ తరువాయి

కన్వెన్షన్ భవనాలను నేలమట్టం చేశారు. హైడ్రాలిక్ జాక్ క్రషర్‌తో నిర్మాణాలను కూల్చివేశారు. తమ ప్లాట్లను ఆక్రమించి సంధ్యా శ్రీధర్ రావు రోడ్లు వేశారని తెలంగాణ హైకోర్టును బాధితులు ఆశ్రయించారు . ఈ క్రమంలో సంధ్యా శ్రీధర్ రావు అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది హైకోర్టు. న్యాయస్థానం ఆదేశాలతో హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. అయితే, అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు దూకుడుతో ముందుకెళున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. హైడ్రా అధికారులు తమకు అండగా నిలవడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు తీరని నష్టం

మొదటి పేజీ తరువాయి

బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు. దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ వరకు అందులో ఉన్నాయి. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడు. అందులో రూ.3 కోట్లు సీజ్ చేశాం. 50 లక్షల మంది సబ్‌స్క్రైబర్ల డేటా రవి వద్ద ఉంది. ఇంత డేటా అతడి వద్ద ఉండటం ప్రమాదకరం. దీన్ని సైబర్ నేరగాళ్లు వాడుకునే అవకాశం ఉందని సజ్జనార్ వెల్లడించారు. విశాఖకు చెందిన ఇమ్మడి రవి బీఎస్సీ కంప్యూటర్స్ చదివాడు. అతడు వేరే పేర్లతో మహారాష్ట్రలో డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డులు తీసుకున్నాడు. మొదటి నుంచి నేర ప్రవృత్తితో ఉన్నాడు. సినీరంగం అప్రమత్తమై ఫిర్యాదు చేసినప్పుడు పోలీసులు అతడి వెంట పడ్డారు. దీంతో భారత పౌరసత్వాన్ని వదిలి కరేబియన్ దీవుల్లో ఉన్న సెయింట్ కిట్స్ అండ్ నెవిస్ దేశ పౌరసత్వం తీసుకున్నాడు. ఫ్రాన్స్‌లో ఉంటూ వివిధ దేశాలు తిరిగేవాడు. 2019లో ఐబొమ్మ ప్రారంభించి 21 వేల సినిమాలు పైరసీ చేశాడు. అమెరికా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో సర్వర్లను పెట్టాడు. 110 డొమైన్స్ కొనుక్కున్నాడు. ఒకటి బ్లాక్ చేస్తే మరొకటి ఓపెన్ చేస్తూ పైరసీ సినిమాలు విడుదల చేశాడు. ఈ రాకెట్‌లో ఉన్న మిగతా వాళ్లను కూడా బయటకు తీసుకువస్తాం అని సజ్జనార్ తెలిపారు. ఇదిలావుంటే ఈ కేసులో కీలకంగా వ్యవహరించి రవిని అరెస్ట్ చేసిన పోలీస్‌లను సినీ ప్రముఖులు చిరంజీవి, రాజమౌళి తదితరులు సన్మానించారు.

# మరో 15 ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. స్థానిక ఎన్నికలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో మిర్యాలగూడ ప్రజలు కాంగ్రెస్‌కి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. రూ.180.25 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు మంత్రులు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి సింగిల్ రోడ్డును, డబుల్ రోడ్డుగా చేస్తామని పేర్కొన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మిర్యాలగూడ కేఎన్ఎం డిగ్రీ కాలేజీని.. ప్రభుత్వ కాలేజీగా మార్చింది తామేనని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ దక్కలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాలుగు ముక్కలైందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలను విమర్శించేందుకు కూడా తమకు నోరు రావట్లేదని దెప్పిపొడిచారు. తెలంగాణలో మరో 15 ఏళ్లు తామే అధికారంలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యకర్తల కృషి కారణమన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. పదేళ్లలో జరగని అభివృద్ధిని రెండేళ్లలో చేసి చూపించామన్నారు.

# సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

మొదటి పేజీ తరువాయి

సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కొట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాకులు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాకలను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

# డిసెంబర్ రెండోవారంలో స్థానిక ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

నిర్వహించాలని కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంనే లోకల్ బాడీ ఎలక్షన్‌లలో పునరావృతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి 20 నెలలు పూర్తయ్యాయి. ఇటీవల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై హైకోర్టు, సుప్రీం కోర్టు వ్యతిరేకంగా తీర్పు నిచ్చాయి. రిజర్వేషన్లు 50శాతం దాటరాదన్న నిబంధనలను పాటించాలని సూచించాయి. మొత్తానికి డిసెంబర్‌లో ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుంది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నాడు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైన నేపథ్యంలో ఇక ఆలస్యం చేయొద్దని.. వీలైనంత తర్వగా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలని నిర్ణయించింది మంత్రివర్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలతో గ్రామ స్థాయి కేడర్‌లో మరింత ఉత్సాహం నింపి స్థానిక ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలని భావిస్తున్నారు.

# సౌదీ ప్రమాద బస్సు ఘటనపై రేవంత్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌ను అప్రమత్తం చేశారు. ఈ ప్రమాదంలో తెలంగాణకు చెందిన వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని సీఎస్ రామకృష్ణారావు కోరారు. సౌదీలో జరిగిన బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు తగిన సమాచారాన్ని, సహాయ సహకారాలు అందించేందుకు సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సౌదీ అరేబియా ఘటనకు సంబంధించి పూర్తి వివరాల కోసం 91 79979 59754, ?91 99129 19545 ఈ నెంబర్లలో సంప్రదించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

మొదటి పేజీ తరువాయి

శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘాట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. సెక్యులర్ ఓట్లను తొలగించారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నులు శోచనీయం.. అధికార బిజెపికి అనుకూలంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాలంటే ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారు.. బీహార్ ఎన్డీయే కూటమి గెలుపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెలంగాణలో ఓట్ చోరీ సంతకాల సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెలంగాణలో సర్ పేరిట ఓట్లు తొలగించే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరీకి పాల్పడుతోందని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి శక్తివంతంగా పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. దేశవ్యాప్తంగా ఓటుచోరీపై నిరసనలు ఉద్ధృతం చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చెప్పారు. అలాగే, సౌదీ బస్సు ప్రమాదంలో మృతి చెందిన యాత్రికులకు యూత్ కాంగ్రెస్ నివాళులులు అర్పించింది.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది.



# నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకల పోస్టర్ ఆవిష్కరించిన చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లిబ్యూరో,నవంబర్-17(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభి అని వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత , హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్,సూపరెడెంట్ రాజయ్య, డి సి పి ఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

### - పెద్దపల్లి జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు

పెద్దపల్లిబ్యూరో, నవంబర్ 17(ఆకాంక్ష) : నవంబర్ 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, పెద్దపల్లి జిల్లాలోని వయవృద్ధులందరూ సకాలంలో విచ్చేసి అంతర్జాతీయ వయవృద్ధుల దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాలరావు ఆ ప్రకటనలో తెలిపారు.



# నాగ్సాన్పల్లి గ్రామస్థుల వినతి పత్రం

మెదక్. నవంబర్ 17(ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామానికి చెందిన స్థానిక సిపిఐ నే తలు, మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు పాపయ్య, మల్లేశం, నర్సింలు తదితరులు ఆదివారం పశువుల వ్యాక్సినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రావును కలిసి గ్రామంలోని అత్యవసర సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామంలోని సింగిల్ ఫేస్ మోటర్ల సమస్య నెలల తరబడి కొనసాగుతున్నా సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని, దీంతో గ్రామంలోని రైతులు, పశుపాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి ఎదడి నిలిచిపోయి రైతుల సాగుకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని, పశువులకు కూడా తగినంత నీరు దొరకని పరిస్థితి నెలకొన్నదని వినతి పత్రంలో వివరించారు. సమస్యలను వివరంగా విన్న ఎమ్మెల్యే రోహిత్‌రావు వెంటనే స్పందించినట్లు పాపయ్య తెలిపారు. సకాలంలో పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తమకు అత్యంత ప్రాధాన్యత అని ఎమ్మెల్యే తెలిపారు.వ్యాక్సినేషన్ కార్యక్రమానికి వచ్చిన సందర్భాన్ని వినియోగించుకుని ప్రజల సమస్యలను నేరుగా వెలిబుచ్చిన నాగ్సాన్పల్లి గ్రామ సిపిఐ నాయకులు, ప్రజలు తమతో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ కమిషనర్ వ్యవహారశైలిపై బీజేపీ నేత రాజేశ్వరరావు ఆగ్రహం




పెద్దపల్లి బ్యూరో. నవంబర్ 17(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ వ్యవస్థపై కాంగ్రెస్ అధికారం బలపడుతున్నదా? మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్నారా, లేక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారా?\అనే ప్రశ్నలను బీజేపీ నేత తంగేడ రాజేశ్వరరావు బహిరంగంగా లేవనెత్తారు. పట్టణవ్యాప్తంగా ఈ నెల 8న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అనేక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆ వేడుకలు ముగిసి రోజులు గడిచినా, ఇప్పటికీ ఆ ఫ్లెక్సీలను తొలగించకపోవడం పట్ల రాజేశ్వరరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫ్లెక్సీలు ముఖ్యంగా జెండా చౌరస్తా వద్ద ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను అడ్డుకుంటున్నాయని, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే సాక్ష్యాధారాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసినప్పటికీ "తొలగిస్తాం" అనే హామీ తప్ప పని జరగలేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు లేదా ఇతర మతపరమైన వేడుకల సందర్భాలలో ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను అధికారులే వెంటనే తొలగిస్తారని, కానీ కాంగ్రెస్ నాయకుల ఫ్లెక్సీల విషయంలో మున్సిపల్ కమిషనర్ నిష్క్రియగా వ్యవహరిస్తున్నారని రాజేశ్వరరావు విమర్శించారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మొత్తం ఫ్లెక్సీలతో నింపుకోవచ్చని, కమిషనర్ ఇంటి చుట్టూ కట్టుకున్నా తమకేం అభ్యంతరం లేదని %ఎబ్% ప్రజలకు ఇబ్బందికరంగా, సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను మాత్రం వెంటనే తొలగించాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తక్షణం చర్యలు తీసుకుని ప్రజా భద్రతకు ముప్పు లేకుండా మున్సిపల్ అధికారులు వ్యవహరించాలని ఆయన కోరారు.

# పశువైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్ రావు



మెదక్. నవంబర్ 17 (ఆకాంక్ష) : మెదక్ జిల్లా పాపన్నపేట మండలం చీకోడ్, నాగ్సాన్పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మితమైన పశువైద్యశాలలను సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ వైద్యశాలలు నిర్మాణం పొందినట్లు అధికారులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేను ఘనంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ%ొ% పాపన్నపేట మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. పశువులు రైతు కుటుంబాలకు ఆర్థిక ఆధారం కావడంతో వాటి ఆరోగ్యం అత్యంత కీలకమని, అందుకే ఆధునిక సౌకర్యాలతో పశువైద్యశాలలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. చీకోడ్, నాగ్సాన్పల్లి గ్రామాల ప్రజలకు నూతన వైద్యశాలలు ఎంతో ఉపయుక్తం కానున్నాయని, అత్యవసర వైద్య సేవలు, వ్యాధుల నిర్ధారణ, టీకా కార్యక్రమాలు, పశుసంవర్ధక సలహాలను ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, రైతులు మాట్లాడుతూ ఇంతకాలంగా పశువైద్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఇకపై గ్రామంలోనే చికిత్స లభించనున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కొత్తగా నిర్మించబడిన వైద్యశాలలు గ్రామాల అభివృద్ధికి పెద్ద తోడ్పాటు కానున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల యువకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘ సభ్యులు పాల్గొన్నారు. గ్రామాల్లో ఉత్సవ వాతావరణాన్ని తలపించేలా జరిగిన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు




పెద్దపల్లిబ్యూరో. నవంబర్ 17(ఆకాంక్ష) : పెద్దపల్లి మండలం అప్పన్న పేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి,రంగాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని చెప్పారు. పంటల మార్పిడి వల్ల భూములు సౌడు భూములుగా మారే అవకాశం లేదని చెప్పారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని చెప్పారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో రైతులు మరియు జిల్లా వ్యవసాయ అధికారులు, పరిశోధకులు మరియు సింగిల్ విండో చైర్మన్,డైరెక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..




# పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద గొర్రెల కాపరుల ధర్నా

పెద్దపల్లి బ్యూరో. నవంబర్ 17(ఆకాంక్ష) : పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట సోమవారం గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నా జరిగింది. ప్రభుత్వ విధానాల కారణంగా తమకు పడుతున్న నష్టాలను వివరించిన సంఘ నాయకులు, విద్యుత్ ప్రమాదాల్లో మనుషులు మరణించినప్పుడు ప్రకటించే నష్టపరిహారం చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఒక గొర్రె కాపరి మరణించినా కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని, ప్రస్తుత పరిహారం సరిపడడం లేదని అన్నారు. కనీసం ?25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పంట పొలాలు, విద్యుత్ తీగలు, రోడ్డు ప్రమాదాలు తదితర కారణాలతో గొర్రెలు, మేకలు మరణించినప్పుడు ఒక్కోదానికి ?20,000 చొప్పున నష్టపరిహారం చెల్లించే విధానాన్ని అమలు చేయాలని కోరారు.ప్రభుత్వాలు మారినా గొల్ల%-%కురుమల జీవనోపాధిలో మార్పు రాలేదని, తమ సమస్యలపై ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆందోళనలో పాల్గొన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. "ఎన్నికల సమయంలో మాత్రమే ఆశలు పెంచుతారు కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు'' అని వాపోయారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించి వెంటనే అమలు చేయాలని సంఘ నాయకులు హితవు పలికారు. ధర్నా ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు సంఘర్షణలు ఏవీ జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌కు హైకోర్టు నోటీసులు

మంథని. నవంబర్ 17(ఆకాంక్ష) : మంథని మున్సిపల్ పరిధిలో వీధి కుక్కల బెడద పెరగడంపై దాఖలైన రిట్ పిటిషన్ మేరకు హైకోర్టు కఠినంగా స్పందించింది. సోమవారం జరిగిన విచారణలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేనా రెడ్డి పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు, మంథని మున్సిపల్ కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను డిసెంబర్ 8కి వాయిదా వేశారు. మంథని మున్సిపాలిటీకి చెందిన 7వ వార్డుభగత్‌నగర్, ఉస్మాన్‌పుర, దొంతులవాడ, రావుల చెరువు కట్ట, విశ్వ బ్రాహ్మణ వీధి, రజకవాడ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి వేళల్లో మొరగడం, దారిన వెళుతున్న వారిపై దాడులు చేయడం, కరచడం వంటి ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో అసహనం వ్యక్తమైంది.గత ఆగస్టు 12, 14 తేదీల్లో జిల్లా కలెక్టర్‌కు, మంథని మున్సిపల్ కమిషనర్‌కు వీధి కుక్కల అదుపు చర్యలు చేపట్టాలని స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, మూడు నెలలు గడిచినా అధికారులు తగిన చర్యలు తీసుకోలేదని పిటిషనర్ ఆరోపించారు. ఇటీవల 7వ వార్డులో కొల్లూరి సమ్మయ్యకు కుక్క కరిచి గాయపర్చిన ఘటన అనంతరం ఆయన హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన హైకోర్టు, అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు లేవనెత్తి, ఎందుకు ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదో నివేదికతో సహా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కేసును డిసెంబర్ 8కి వాయిదా వేసి సంబంధిత అధికారుల స్పష్టీకరణ కోరింది.

# విద్యార్థిని చేయిపై నుండి వెళ్లిన బస్సు

### -నుజ్జునుజ్జైన విద్యార్థిని చేయి
### -డ్రైవర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ ఏఐఎస్ఎఫ్ డిమాండ్

గోదావరిఖని. నవంబర్ 17(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని మేఘనపై బస్సు ఎక్కించే సమయంలో చోటుచేసుకున్న ఘటన తీవ్ర ఆందోళనకు దారితీసింది. కరీంనగర్ డిపో%-%2కు చెందిన బస్సు (నంబర్ %టూ02ఖజ%5689) డ్రైవర్ నరేందర్ నిర్లక్ష్యంగా, విద్యార్థినిని చేతి పైనుండి లాగి బస్సులో ఎక్కించే ప్రయత్నంలో ఆమె ఎడమచేయి తీవ్రంగా గాయపడ్డట్లు స్థానికులు తెలిపారు. ఘటనలో మేఘన చేయి నుజ్జునుజ్జు అయినట్లు కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేసే డ్రైవర్ నరేందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, మేఘనకు మెరుగైన చికిత్స ప్రభుత్వం భాధ్యతగా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గోదావరిఖని డిపో మేనేజర్‌పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో గుండేటి తరుణ్, రాజు తదితరులు పాల్గొని విద్యార్థిని తరఫున న్యాయం సాధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లిటౌన్,నవంబర్ 17(ఆకాంక్ష) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన కొట్టే నిర్మల గ్రామ శివారు సర్వే నెంబర్ 568-ఏ , బి లో ఉన్న మూడు ఎకరాల 4 గుంటల భూమి 1993 లో కొనుగోలు చేసి, 2017-18 సంవత్సరానికి సాధా బైనామా కింద పట్టా చేసుకున్నామని, తమకు రైతు బంధు, పీఎం కిసాన్ సమాన్ నిధి అమలు అవుతుందని అసలు పట్టాదారు తమ భూమిపై కేసు వేశారని మోఖా పరిశీలించి సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామానికి చెందిన శెట్టి నరసయ్య అప్పన్నపేట రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 209 లో ఉన్న భూమి తన మనుమరాళ్ళు శెట్టి ప్రవళిక, శెట్టి సుస్మిత కు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేశానని, తమ వృద్ధాప్యంలో ఎటువంటి సహాయం చేయడం లేదని, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని తన పట్టా భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ



అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం చందపల్లి కు చెందిన అనూష ఇంటర్మీడియట్ పూర్తి చేశానని చందపల్లిలోని అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీగా ఉన్నందున అది తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం గుర్రంపల్లి గ్రామానికి చెందిన సంధ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని, బేస్మెంట్ వరకు పనులు పూర్తి చేశామని, బిల్లులు పడటం లేదని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లును త్వరితగతిన విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో పురోగతిపై సమీక్ష

## - జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వాణిశ్రీ ఆదేశాలు





పెద్దపల్లిటౌన్.నవంబర్ 17(ఆకాంక్ష) : సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ పెద్దపల్లి జిల్లాలో అమలులో ఉన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై వివరంగా పరిశీలించారు. జిల్లాలోని అన్ని వైద్య ఆరోగ్య అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, నవజాత శిశువుల వారోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన దృష్ట్యా వాటిని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య సంతృప్తికరంగా ఉన్నందున అదే వేగాన్ని కొనసాగించాలని ఆమె పేర్కొన్నారు. వెసెక్టమీ పక్షం సందర్భంగా ఈ నెల 21 నుండి డిసెంబర్ 4 వరకు టార్గెట్ కపుల్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్‌సీడీ కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలను పొగరహిత ప్రదేశాలుగా గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. అలాగే ఓపి కి వచ్చే రోగుల్లో క్షయ వ్యాధి అనుమానితులను తప్పనిసరిగా స్పూటం పరీక్షలకు పంపించాలని, షెడ్యూల్ ప్రకారం వచ్చే ఎక్స్%-%రే వాహనాన్ని వినియోగించి టార్గెట్ మేరకు క్షయ కేసులను గుర్తించాలని ఆదేశించారు. జ్వరాల సర్వే, డ్రై డే%-%ఫ్రై డే కార్యక్రమాలను క్రమంతప్పకుండా నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపి కేసుల సంఖ్యను పెంచడంతో పాటు వైద్య సిబ్బంది సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. పనితీరు తక్కువగా ఉన్న సిబ్బందిని వెంటనే మెరుగుపరచుకోవాలని హెచ్చరించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపరచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ సూచించారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలకు ప్రజలు ప్రాధాన్యతను ఇవ్వాలి

## - కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో విద్యకు ప్రాముఖ్యం

## - పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు..

## - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లిటౌన్. నవంబర్ 17(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలోని జూనియర్ కాలేజ్ మైదానంలో ఎస్.డి.ఎఫ్ నిధులు రెండు కోట్ల రూపాయలతో తరగతి గదుల భవన నిర్మాణనికి శంకుస్థాపన మరియు తెనుగువాడ మండల ప్రాథమిక పాఠశాల యందు 16 లక్షల రూపాయలతో తరగతి గదులు మరియు 24వ వార్డు పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ వద్ద 14 లక్షల రూపాయలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్ అలాగే పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ పైన 13 లక్షల రూపాయలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్ ను స్థానిక నాయకులతో కలసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు కోట్ల రూపాయల నిధులతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అలాగే తెనుగువాడ పాఠశాల నందు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గదులను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల యాజమాన్యం పిల్లలకు ప్రత్యేక చొరవతో నాణ్యమైన విద్యను అందించాలని ఇక్కడి పాఠశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి నిరుపేద విద్యార్థులని ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి చదువుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. స్థానిక శాసనసభ్యునిగా నేను మరియు మున్సిపల్ కమిషనర్ గారు ఇక్కడున్న ప్రతి ఒక్కరు ఆఫీసర్లు ప్రభుత్వ పాఠశాల చదువుకొని ఇంతటి స్థాయికి రాగలగామని అన్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను అద్భుతంగా పెయింటింగ్ తో నిర్మాణం చేపించి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఏఈ సతీష్, మండల విద్యాధికారి సురేందర్, హెచ్.ఎం శ్రీలత, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ప్రీ-స్కూల్ పిల్లలకు ప్రతిరోజూ పాలు అందించే పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

## - మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం.

ములుగు జిల్లా టౌన్,నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లాలో అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల ప్రీ-స్కూల్ పిల్లలకు ప్రతిరోజూ 100 మి.లీ పాలు పంపిణీ చేసే పైలట్ ప్రాజెక్ట్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా%-%శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు ప్రారంభించారు. జిల్లాలో పోషణ




మెరుగుదల మరియు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ములుగు అంగన్వాడి కేంద్రాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి. హెచ్. మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్వాడి ప్రీ-స్కూల్ పిల్లల్లో పోషకాహారాన్ని పెంపొందించడం, ఆరోగ్య సమస్యలను తగ్గించడం, సమగ్ర శిశు అభివృద్ధి చేపట్టడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంలో డీడబ్ల్యూఓ తుల రవి, సీడీపీఓ శిరీష, అంగన్వాడి టీచర్లు, ప్రజా ప్రతినిధులు, పిల్లలు, బాధ్యులైన అధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై చర్యలు చేపట్టాలని సిడిపిఓకు డివైఎఫ్ఐ వినతిపత్రం

మంథని. నవంబర్ 17(ఆకాంక్ష) : మండల పరిధిలో పెరుగుతున్న బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ మంగళవారం మంథని సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకాధికారిణి కార్యాలయంలో సిడిపిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పలు గ్రామాల్లో నిరంతరం బాల్యవివాహాలు జరుగుతున్నప్పటికీ, వాటిని అరికట్టే దిశగా అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సోషల్ మీడియా, సమాచార యుగంలోనూ కొన్నిచోట్ల గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారని సురేష్ ఆరోపించారు. ఇంతేకాక, కొందరు పేరుమోసిన ప్రజాప్రతినిధులు సైతం వెళ్లదీస్తూ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్నట్టుగా సమాచారం ఉందని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ఆడపిల్లల తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడం వల్లే బాల్యవివాహాలు జరుగుతున్నాయని పేర్కొంటూ%ౌ% ఇలాంటి అక్రమ వివాహాలకు సహకరిస్తున్నవారిని గుర్తించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిడిపిఓను డిమాండ్ చేశారు.



# శ్రీ భద్రకాళి దేవస్థానంలో జగద్గురు శంకరాచార్యుల దర్శనం



వరంగల్ /భద్రకాళి ఆలయం,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సోమవారం ఉదయం జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీ శ్వరులు ప ర మ హ ం స పరివ్రాజకులు జగద్గురు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు సందర్శించారు. ఆలయ ఛత్రమంటపంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహభాషణం అందించారు. పవిత్ర కార్తీక మాసంలో, ముఖ్యంగా సోమవారంలో శ్రీ భద్రకాళితో పాటు భద్రేశ్వర స్వామివారి దర్శనం లభించడం ఆనందదాయకమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వైభవోపేతంగా మహా రుద్ర యాగం

## - వేద ఘోషతో మార్మోగిన కుంకుమేశ్వర ఆలయ ప్రాంగణం



పరకాల,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం అంగరంగ వైభవంగా మహా రుద్ర యాగం ప్రారంభమైంది. యాగ ప్రారంభోత్సవానికి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉదయం ప్రత్యేకంగా విఘ్నేశ్వర పూజ, యాగశాల ప్రవేశం, రుత్విక్ వరణం, గోపూజ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, వేద పండితులు రుద్ర నమకం%-%చమకాలు పారాయణంతో పవిత్ర హోమాన్ని ప్రారంభించారు. వేద ఘోషల మధ్య అగ్ని స్థాపన క్రతువు సాగి, యాగశాల ప్రాంగణం మంత్రోచ్ఛారణలతో మార్మోగింది.

**51 మంది వేద పండితులతో ఘనంగా యాగం**

యాగం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 159 హోమ గుండాల వద్ద 51 మంది వేద పండితులు మంత్రోచ్ఛారణలు చేస్తూ హోమాలను నిర్వహించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి చేరుకున్న 644 జంటలు హోమాలలో పాల్గొనడం విశేషం. 'ఓం నమః శివాయ' పంచాక్షరి మంత్ర ఘోషతో ఆలయ పరిసరాలు భక్తి స్ఫూర్తితో నిండిపోయాయి. భక్తులు ఈ యాగంలో పాల్గొంటే ప్రతికూల శక్తుల నివారణ, శాంతి%-%సౌఖ్యాలు, కుటుంబాభివృద్ధి, ఆరోగ్య ప్రాప్తి లభిస్తాయని విశ్వసిస్తారు. భక్తులు తమ కోరికలు నెరవేరాలనే సంకల్పంతో శివుని అనుగ్రహాన్ని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన సేవలు ఆకట్టుకున్న ఇనుగాల ట్రస్ట్ వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. భక్తుల అంతటా ఆహార వసతి నిరంతరాయంగా సాగింది.

**భద్రత, సేవల్లో అధికారుల సమన్వయం**

యాగ కార్యక్రమం అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు

-పోలీసులు

-అగ్నిమాపక సిబ్బంది

-వైద్య బృందం

-మున్సిపల్ సిబ్బంది

-రెవెన్యూ అధికారులు

-విద్యుత్ శాఖ సిబ్బంది

మొత్తం సమన్వయంతో విశిష్ట సేవలను అందించారు. యాగ స్థలంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా అమలు చేశారు.

# సౌదీ బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు 5 లక్షల చొప్పున పరిహారం




హైదరాబాద్,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): సౌదీ ఆరేబియాలో మక్కా నుండి మదీనాకు వెళ్తున్న యాత్రికుల బస్సు ప్రమాదంలో పలువురు భారతీయులు మృతి చెందిన విషాద ఘటనపై తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మృతుల కుటుంబాలకు ?5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించారు. అలాగే, బాధిత కుటుంబాలతో మాట్లాడి అండగా నిలవడానికి మంత్రి మహ్మద్ అజారుద్దీన్ నేతృత్వంలో ఎంఐఎం ఎమ్మెల్యే మరియు మైనారిటీ శాఖకు చెందిన ఒక అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని వెంటనే సౌదీ అరేబియాకు పంపాలని నిర్ణయించారు. మృతుల కుటుంబ సభ్యుల అభీష్టం మేరకు, వారి మత సంప్రదాయాల ప్రకారం అక్కడికక్కడే అంత్యక్రియలు నిర్వహించేలా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఇందుకోసం ప్రతి కుటుంబం నుండి ఇద్దరు సభ్యులను సౌదీ అరేబియాకు పంపేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.

# చల్వాయిలో బాలికల వసతి గృహంపై ఆకస్మిక తనిఖీలు

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పర్యటన





ములుగు జిల్లా/చల్వాయి,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): ములుగు నియోజకవర్గంలోని చాల్వాయి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థినులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, విద్య, భోజన ఏర్పాట్లు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. సూర్య గారు విద్యార్థినులతో మాట్లాడి, వారికి అందిస్తున్న బోధన ప్రమాణాలు గురించి అవగాహన పొందారు. ప్రభుత్వం అందజేస్తున్న అదనపు చార్జీలు, భోజన సదుపాయం, హాస్టల్ మౌలిక వసతులు సమయానికి అందుతున్నాయా లేదా అని అధ్యాపక బృందాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి, మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని విద్యార్థినులను ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, జిల్లా %చీూఖ×% అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు, కోశాధికారి ఆకుతోట అన్వేష్, గోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షుడు కాసర్ల రాజేందర్, సీనియర్ నాయకులు అనిల్, మహిపాల్ రెడ్డి, మేకల రాజేష్, నాంపల్లి సుమన్‌తో పాటు పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పలు సేవా కార్యక్రమాలతో ప్రతిభ చూపిన పాలకుర్తి లయన్స్ క్లబ్

## - ఉచిత డయాబెటిక్ క్యాంపు - ఆశా వర్కర్లకు కుర్చీల పంపిణీ

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి

జనగామ జిల్లా/పాలకుర్తి,నవంబర్17(ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి లయన్స్ క్లబ్ ఆదివారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టి సేవా స్ఫూర్తికి మరోసారి నిదర్శనంగా నిలిచింది. మానవ సేవకే మాధవ సేవ అన్న ధ్యేయంతో, మండల కేంద్రంలోని ఎటర్నల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత డయాబెటిక్, బీపీ స్క్రీనింగ్ క్యాంపును క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ నరేష్, డాక్టర్ హరిత పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో 100 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకుని వైద్య సూచనలు పొందారు. డయాబెటిక్, బీపీలపై ఉన్న అపోహలను తొలగిస్తూ వైద్యులు అవగాహన కల్పించారు. తదుపరి, లయన్ ఎర్రబెల్లి రాఘవరావు సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా వర్కర్లు సమావేశాలు నిర్వహించే సమయంలో ఎదుర్కొంటున్న కుర్చీల కొరతను దృష్టిలో ఉంచుకుని 60 కుర్చీలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చారగోండ్ల ప్రసాద్ మాట్లాడుతూ, పాలకుర్తి లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. లయన్ ఎర్రబెల్లి రాఘవరావు మాట్లాడుతూ, ప్రజా అవసరాల కోసం ఇలాంటి సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని తెలిపారు.ల ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, లయన్స్ క్లబ్ చేసిన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రేయస్సు పెంపొందించేందుకు 50 పడకల ఆసుపత్రి ప్రతిపాదనను అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. అలాగే మార్చురీ గది ప్రారంభం త్వరలోనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తదుపరి బాలింత వార్డును సందర్శించిన ఎమ్మెల్యే, పుట్టిన చిన్నారిని ఎత్తుకుని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో







మార్కెట్ చైర్మన్ మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు దేవసాని కృపాకర్, పబ్బ సంతోష్, సోమేశ్వరరావు, వెంకన్న, సారంగపాణి, రవీందర్, జైపాల్ రావు, రణధీర్, యాకన్న, అబ్బాస్ అలీ, శోభన్ బాబు, రమేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది కూడా హాజరయ్యారు.

# శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో భక్తుల సందడి

## కార్తీక మాసం చివరి సోమవారం ప్రత్యేక పూజలు



జనగాం జిల్లా/రఘునాథపల్లి, నవంబర్17 (ఆకాంక్ష న్యూస్): రఘునాథపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల ఆలయమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం కార్తీక మాసం చివరి సోమవారం భక్తులతో సందడిగా మారింది. తెల్లవారుజామున నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు, నైవేద్యాలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కొత్తగా ఏర్పాటు చేసిన దర్వాజాను ఘనంగా ప్రారంభించారు. పద్మశాలి కులస్తుల మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పండితుడు పిండిపోలు శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా, పద్మశాలి కులస్తులు కరిమికొండ వెంకటేశ్వర్లు, చింతకింది బిక్షపతి, గుండె కృష్ణమూర్తి, తలకొక్కుల బిక్షపతి, కరీంకోండ సిద్దయ్య, అంబటి బాలరాజు, అలాగే గుండ మధు, గుండె ఎల్లయ్య, కరీంకోండ నాగేష్, సీతయ్య, కారంపూడి సాంబమూర్తి, మంతెన ఉప్పలయ్య, చింతకింది లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. పవిత్ర కార్తీక సోమవారం సందర్భంగా స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు హర్షోల్లాసాలతో కళకళలాడాయి.

# బకాయిలు చెల్లించకపోతే ఆస్తులు జప్తు చేస్తాం: స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో




జనగామ జిల్లా పాలకుర్తి ,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానముకు చెల్లించవలసిన బకాయిల గురించి వరుస కథనాలు వస్తున్న నేపథ్యంలో బకాయి ఉన్న టెండర్ దారులు వెంటనే బకాయిలు చెల్లించకపోతే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం దేవస్థానం కు బకాయి ఉన్న టెండర్దారుల యొక్క ఆస్తులు జప్తు చేస్తామని ఆర్డిఓ వెంకన్న హెచ్చరించారు. సోమవారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బకాయి ఉన్న టెండర్దారులతో ఆర్డీవో వెంకన్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 2008 నుండి టెండర్ల బకాయిదారులు ఆలయానికి డబ్బులు చెల్లించడం లేదని, బకాయిదారులు పది రోజుల్లోగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ ( రెవెన్యూ రికవరీ యాక్ట్ ) ద్వారా బకాయి టెండర్ దారుల ఆస్తులను జప్తు చేస్తామని, ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను నిలుపుదల చేస్తామని తెలిపారు. ఈనెల 25న మరోసారి బకాయి టెండర్ దారులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో తెలిపారు. టెండర్ బాకాదారులు డబ్బులు చెల్లించి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆర్డీవో కోరారు. సమావేశంలో తాసిల్దార్ శ్రీధర్, ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, టెండర్ బకాయి దారులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో యువకుడి దారుణ హత్య



ములుగు జిల్లా,నవంబర్17 (ఆకాంక్ష న్యూస్): జిల్లాలోని లాలాయగూడెం గ్రామంలో చోటుచేసుకున్న క్రూరహత్య స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన జాడి సమ్మయ్య (40)ను గుర్తుతెలియకుండా కరెంట్ స్తంభానికి కట్టేసి అతి దారుణంగా కొట్టి చంపిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమ్మయ్య ఎలక్ట్రీషన్‌గా ఏటూరు నాగారం మండల కేంద్రంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే ఇటీవల లాలాయగూడెంకు చెందిన ఒక మైనర్ బాలిక (16)తో వివాహేతర సంబంధం పెట్టుకుని, మద్యం అలవాటు కూడా పెంచుకున్నాడనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై ఇంట్లో గొడవలు జరుగుతుండటంతో, సమ్మయ్య తండ్రి కొద్ది రోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో, ఆదివారం సాయంకాలం టీఎస్ 25 ఏ 7666 నెంబరు గల హోండా బైక్‌పై సమ్మయ్య లాలాయగూడెంకు వచ్చిన సమయంలో, ఆ బాలిక తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహంతో అతడిని అడ్డగించి, గ్రామంలోని విద్యుత్ స్తంభానికి కట్టేసి విచక్షణారహితంగా దాడి చేసినట్టు తెలుస్తోంది. దాడిలో సమ్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు.సూచన అందుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏడు నెలల గర్భిణిపై కట్న వేధింపులు- ఉరి వేసుకుని విషాద మృతి



ములుగు జిల్లా / ఘనపూర్ మండలం, నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్): ఘనపూర్ మండలం బుద్దారం గ్రామంలో ఏడు నెలల గర్భిణి దారుణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదం నింపింది. భర్త అదనపు కట్నం కోసం తరచూ వేధించడంతో మౌనిక (20) అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం %-% మృతురాలు మౌనికకు రెండేళ్ల క్రితం ప్రశాంత్‌తో వివాహం జరిగింది. ప్రారంభంలో దాంపత్య జీవితం సజావుగానే సాగింది. అయితే, కొంతకాలానికే భర్త ప్రశాంత్ అదనపు కట్నం కోసం వేధింపులు ప్రారంభించాడని మౌనిక తల్లిదండ్రులు పేర్కొన్నారు. గర్భం ఏడు నెలలు ఉన్నప్పటికీ వేధింపులు ఆగకపోవడంతో మానసికంగా కృంగిపోయిన మౌనిక చివరకు ఇంట్లోనే ఉరేసుకుని జీవితానికి ముగింపు పలికింది. ఫిర్యాదు మేరకు ఘనపూర్ పోలీసులు భర్త ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దుర్ఘటనతో గ్రామం అంతటా విషాద వాతావరణం నెలకొంది.

# జనగాంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



జనగాం, నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్) : జనగాం నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ (నర్సరీ నుండి పీజీ వరకు) ఏర్పాటు చేయాలని నాగరత్న సేవా సంఘం విజ్ఞప్తి చేసింది. సంఘం అధ్యక్షుడు బిర్రు ఇస్తారి ఆధ్వర్యంలో ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిర్రు ఇస్తారి మాట్లాడుతూ జనగాం నియోజకవర్గంలో విద్యా అవకాశాలు తక్కువగా ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, నిరుద్యోగ యువత పోటీ పరీక్షల కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. ప్రభుత్వం జనగాం నియోజకవర్గానికి అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, యంగ్ ఇండియా హై స్కూల్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో, వెంటనే ఈ సంస్థలు ఏర్పాటు చేస్తే విద్యార్థులకు, యువతకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇది ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# వీరన్న కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి జిల్లా/ జయశంకర్, నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్): భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం మొగుళ్ళపల్లి గ్రామానికి వెళ్లి, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన వల్లకొండ వీరన్న కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వీరన్న ఆకస్మిక మరణం కుటుంబానికి జరిగిన లోటు భర్తీ చేయలేనిదని పేర్కొన్నారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, దేవుని కుమార్, బండారి రామస్వామి తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఘనంగా శతచండీ యాగ మహోత్సవం



హన్మకొండ,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): హనుమకొండ, రాంనగర్-వెంకట్రామ్ నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ మాత భువనేశ్వరి దేవాలయం ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించిన శతచండీ యాగ మహోత్సవం సోమవారం మహాపూర్ణాహుతితో వైభవంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, దేవాలయ చైర్మన్ మోతుకూరి రామేశ్వరరావు%-%మయూరి వారు నేతృత్వం వహించారు. ఈ యాగ మహోత్సవానికి ముఖ్య ఆకర్షణగా శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారు విచ్చేసి ఆశీర్వచనములతో భక్తులకు దీవెనలు అందించారు. యాగ కార్యక్రమాలు శనివారం గోపూజతో ప్రారంభమయ్యాయి. అనంతరం మూడు రోజులపాటు గణపతిపూజ పుణ్యాహవచనం. మాతృక, నాంది, పంచగవ్య ప్రాశనం. ఋత్విక్ వరణం. చండీ పారాయణాలు, మండప పూజలు, శతరుద్రాభిషేకం, అరుణ హోమం,శతచండీ, పంచసూక్త హోమాలు విధివిధానాలతో నిర్వహించబడ్డాయి. చివరి రోజు స్వామివారి పర్యవేక్షణలో మహాపూర్ణాహుతి, కళశోద్వాసనం, తీర్థప్రసాదాల పంపిణీ, ఋత్విక్ సన్మానాలు చేపట్టారు. శ్రీనగర ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అన్నప్రసాదాలు, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో మోత్కూరి లలితాదేవి-గంగాధర్ రావు, కాచరాజు పద్మావతి-సిద్దేశ్వర్ రావు, వేముగంటి పద్మజ%-%సీతారామారావు, ట్రస్ట్ సభ్యులు, గుడి కమిటీ సభ్యులు మరియు అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

# తూకాల్లో తేడా కేసులో ముప్పై వేలు లంచం స్వీకరిస్తూ ప్రభుత్వ ఉద్యోగి పట్టుబాటు



భద్రాద్రికొత్తగూడెం జిల్లా/ఇల్లందు ,నవంబర్ 17(ఆకాంక్ష న్యూస్): ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలో లంచం స్వీకరిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఏసీబీ వలలో చిక్కాడు. సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మహమ్మద్ యాకుబ్ పాషా, అతని సహాయకుడు ఈపాస్ టెక్నికల్ అసిస్టెంట్ విజయ్ కలిసి రేషన్ డీలర్ నుండి ?30,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమేష్ బృందం దాడి చేసి పట్టుకుంది.

**ఏసీబీ వివరాల ప్రకారం**

ఇల్లందు, టేకులపల్లి మండలాలకు సేవలు అందిస్తున్న డిటి యాకుబ్ పాషా, ఒక రేషన్ షాప్‌లో తూకాల్లో తేడా ఉన్నదని కారణం చూపిస్తూ ఈ నెల 7వ తేదీన రూ.30,000 లంచం డిమాండ్ చేసినట్లు తేలింది. ఈ మొత్తాన్ని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు శబరిష్ ఆధ్వర్యంలో, పాషా సహాయకుడు విజయ్ ద్వారా, ఒక మొబైల్ షాప్ వద్ద స్వీకరిస్తున్న సమయంలో రంగేహస్తం మీడియా ద్వారా ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.

దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం ఏసీబీ, ఇల్లందు తహసిల్దార్ కార్యాలయంలో విచారణ జరిపింది. ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే 2011లో కూడా పాషా కొనిజర్లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేసే సమయంలో ఒక వైద్యుడి వద్ద రూ.30,000 లంచం తీసుకుంటూ పట్టుబడిన కేసు ఉంది అని డీఎస్పీ రమేష్ వెల్లడించారు. జిల్లాలో సివిల్ సప్లై విభాగంలో అత్యధిక ఫిర్యాదులు కూడా పాషాపైనే ఉన్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనపై ముఖ్యమంత్రి వైఖరిని వెల్లడించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్



హనుమకొండ, నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్): స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రకటించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. హరిత కాకతీయ హోటల్‌లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన ముఖ్యమంత్రికి లేఖను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు రూపొందించిన బిల్లు, సవరణ బిల్లు, జీవో వంటి అన్ని చర్యలు ఫలించకపోవడంతో, ఇప్పుడు రిజర్వేషన్ సాధనకు ప్రభుత్వం అనుసరించనున్న ప్రత్యామ్నాయ మార్గాలను బలహీన వర్గాలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం మాత్రమే బీసీ రిజర్వేషన్ల సాధనకు కీ అని డాక్టర్ శేషు అభిప్రాయం వ్యక్తం చేశారు. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేలా ప్రభుత్వ పార్టీ ముందడుగు వేయాలని సూచించారు. పార్లమెంట్‌లో ప్రైవేట్ బిల్లు పెట్టడం ద్వారా సమస్యను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అదే విధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, సంచార జాతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీహార్ ఎన్నికల్లో ఈబీసీ ఓట్లు, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీసీల మద్దతు వంటి ఉదాహరణలు బీసీల శక్తిని స్పష్టంగా నిరూపిస్తున్నాయని పేర్కొన్నారు. చట్టబద్ధమైన రిజర్వేషన్లు లేని పరిస్థితిలో పార్టీ రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన మరోసారి బీసీలను మోసం చేయడమే అవుతుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో దారబోయిన సతీష్, నూతన కంటి ఆనందం, బుట్టి శ్యామ్ యాదవ్, ఎదునూరి రాజమౌళి, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, డాక్టర్ పాలడుగుల సురేందర్, దాడబోయిన శ్రీనివాస్, డాక్టర్ రమేష్, కేడల ప్రసాద్, ధర్మపురి రామారావు, వేణు చారి, వినయ్ చారి, డేనియల్, కుమార్ గాడ్గే తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల - అందరికీ విద్యా కార్యక్రమం విజయవంతం



హసన్‌పర్తి, నవంబర్ 17 (ఆకాంక్ష న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఎస్ఐ ఆర్టీ %-%చీఫ్ ఆదేశాల మేరకు మండలంలో వయోజన విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా "అమ్మకు అక్షరమాల %-% అందరికీ విద్య" అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం మహిళల్లో అక్షరాస్యత పెంపుదల, చదువు అవకాశాలు కోల్పోయిన వయోజనులకు మళ్లీ విద్యను అందుబాటులోకి తీసుకురావటం. కార్యక్రమంలో వీఏఓ , గ్రామ సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. వారికి వయోజన విద్య అమలు విధానాలు, బోధనా పద్ధతులు, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఎలా నిర్వహించాలి వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ ఇవ్వబడింది. ఈ కార్యక్రమానికి హాజరైన డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పద్మప్రియ మాట్లాడుతూ "అక్షరాస్యత పెరిగితే మహిళల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. కుటుంబాలలో అభివృద్ధి, సమాజంలో సామాజిక చైతన్యం బలపడుతుంది" అని పేర్కొన్నారు. "అమ్మకు అక్షరమాల %-% అందరికీ విద్య" కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో విద్య వెలుగులు మరింత విస్తరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ నారాయణ, మండలంలోని విలేజ్ ఆర్గనైజేషన్ ఆఫీస్ బేరర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరోగ్యం



## రోజూ ఒక టీ స్పూన్ పొడి చాలు.. షుగర్, గుండె, కొలెస్ట్రాల్ సమస్యలు దూరం..!!

మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకు పొడి అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ప్రకృతిసిద్ధమైన ఔషధం. మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకును ఎండబెట్టి పొడి చేసి కూడా తినవచ్చు. మునగాకు పొడిని రోజూ ఒక టీస్పూన్ మోతాదులో తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘ కాలిక సమస్యల నియంత్రణలో ఈ పొడి ఎంతో మేలు చేస్తుంది. గుండె సంబంధిత సమస్యలతో పాటుగా షుగరు.. కొలెస్ట్రాల్ తో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. మునగ ఆకు పొడిని వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గిపోతాయి. దీంతో యవ్వనంగా కనిపి స్తారు. మునగాకుల పొడిలో కాస్త రోజ్ వాటర్ కలిపి నల్లని మచ్చలు, మొటిమలు ఉన్న చోట రాసి ఆ తరువాత తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుతాయి. మునగాకుల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. అందువల్ల ఈ పొడిని రోజూ తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మునగాకుల్లో మెగ్నిషియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. మునగాకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అధ్యయనాల్లో మునగ పొడి డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఎక్కువగా తగ్గించింది. మునగపొడిలో ఎక్కువగా విటమిన్స్, ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, ఇతర ముఖ్య బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా డయాబెటిస్, ఇన్సులిన్ నిరోధకత, నాన్ ఆల్కహాలిక్ లివర్ డిసీజ్, క్యాన్సర్, ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యల్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఈ పొడితో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిపోతాయి. బీపీ అదుపు లోకి వస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. చిన్నారులకు సైతం మునగా కు పొడిని ఇవ్వవచ్చు. మునగాకు పొడిని తినడం కూడా కష్టంగా ఉంటే దాన్ని ఏదైనా ఇతర పదా ర్థంతో కలిపి తినవచ్చు. లేదా రోజూ అన్నంలో మొదటి ముద్దలో తినవచ్చు. చిన్నారులకు పావు టీస్పూన్ మోతాదులో ఈ పొడిని ఇవ్వవచ్చు. పరిమితి మేరకు వినియోగిస్తే మునగాకు తో ఎన్నోఆరోగ్య పరమైన ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## హొటల్ రుచిని మించే వేరుశెనగ చట్నీ రహస్యం ఇదే!




మన ఇళ్లలో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనగానే గుర్తొచ్చేవి వేడివేడి ఇడ్లీలు, కరకరలాడే దోశెలు. వీటికి అసలైన రుచిని, ప్రాణాన్ని ఇచ్చేది పక్కనే ఉండే చట్నీ. రోజూ అవే కొబ్బరి చట్నీ, టమోటా చట్నీ చేసి చేసి మీకూ, తినేవాళ్లకూ బోర్ కొట్టిందా? ముఖ్యంగా పిల్లలు, పెద్దలు ఎంతో ఇష్టంగా తినే వేరుశెనగ చట్నీని మీరు ఎప్పుడూ ఒకేలా చేస్తున్నారా? అయితే ఆ పాత పద్ధతికి కొంచెం విరామం ఇచ్చి చిన్న మార్పులతో వేరుశెనగ చట్నీని ఒక్కసారి చేసి చూడండి. దాని ఘుమఘుమలాడే వాసనకే ఇంట్లో అందరూ డైనింగ్ టేబుల్ దగ్గర హాజరవుతారు. ఇక రుచి చూశాక మామూలుగా రెండు ఇడ్లీలు తినేవాళ్లు కూడా మరో రెండు అడగక మానరు. ఈ అద్భుతమైన వేరుశెనగ చట్నీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు పచ్చి వేరుశెనగపప్పు – 2 టేబుల్ స్పూన్లు పండు టమోటా – 1 వెల్లుల్లి రెబ్బలు – 4–5 తాజా కరివేపాకు – ఒక రెమ్మ కొత్తిమీర – చిన్న కట్ట ఎండు మిరపకాయలు – 2 ఉప్పు – రుచికి సరిపడా నూనె – 2 టీస్పూన్లు ఆవాలు – అర టీస్పూన్ మినపప్పు – అర టీస్పూన్ కరివేపాకు – ఒక రెమ్మ ఎండు మిరపకాయ – 1 తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి అందులో రెండు టీస్పూన్ల నూనె వేయండి. నూనె కొద్దిగా వేడెక్కగానే మంటను



తగ్గించి వేరుశెనగపప్పు వేసి దోరగా, కమ్మటి సువాసన వచ్చేంత వరకు వేయించుకోవాలి. పప్పు మాడిపోకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండండి.

తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి అందులో రెండు టీస్పూన్ల నూనె వేయండి. నూనె కొద్దిగా వేడెక్కగానే మంటను తగ్గించి వేరుశెనగపప్పు వేసి దోరగా, కమ్మటి సువాసన వచ్చేంత వరకు వేయించుకోవాలి. పప్పు మాడిపోకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండండి.

వేరుశెనగపప్పు చక్కగా వేగాక, అందులోనే తరిగిన టమోటా ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి టమోటా మెత్తబడే వరకు బాగా మగ్గనివ్వండి. వెల్లుల్లి పచ్చి వాసన పోయి, మంచి సువాసన రావడం మొదలవుతుంది. –ఇప్పుడు కరివేపాకు, శుభ్రం చేసిన కొత్తిమీర, ఎండు మిరపకాయలు కూడా వేసి ఒక్క నిమిషం పాటు వేయించి పొయ్యి ఆపేయండి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. వేడిగా ఉన్నప్పుడు రుబ్బితే చట్నీ రుచి మారిపోతుంది.

## కమ్మని నెయ్యి వాసనతో..వెన్నలా కరిగిపోయే పూర్ణం బూరెలు



పూర్ణం బూరెలు పేరు వినగానే చాలామందికి నోట్లో నీళ్లూరిపోతాయి. వేడివేడి బూరెను చేతిలోకి తీసుకుని, కొద్దిగా నెయ్యి వేసుకుని తింటుంటే కలిగే అనుభూతి వర్ణనాతీతం.

కావలసిన పదార్థాలు పచ్చి శనగపప్పు– 1 కప్పు బెల్లం తురుము – 1 కప్పు పచ్చి కొబ్బరి తురుము – అర కప్పు యాలకుల పొడి – అర టీస్పూన్ నెయ్యి – 1 టేబుల్ స్పూన్ నీళ్లు – 2 కప్పులు రేషన్ బియ్యం (దోశ బియ్యం) – 1 కప్పు మినపప్పు – అర కప్పు ఉప్పు – చిటికెడు పంచదార – 1 టీస్పూన్ నూనె లేదా నెయ్యి – సరిపడినంత.

తయారీ విధానం –ముందుగా పచ్చి శనగపప్పును శుభ్రంగా కడిగి, ఒక గంటపాటు నానబెట్టాలి. –బియ్యం, మినపప్పును వేర్వేరుగా కడిగి, కనీసం 4–5 గంటల పాటు నానబెట్టాలి.–తర్వాత కుక్కర్ లో నానిన పచ్చిశెనగపప్పు, 2 కప్పుల నీళ్లు పోసి 3–4 విజిల్స్ వచ్చేవరకు మెత్తగా ఉడికించాలి. చేత్తో నొక్కితే మెత్తగా అయ్యేలా ఉండాలి. కుక్కర్ లో నీళు ఎక్కువగా ఉంటే, వాటిని వంపేసి పప్పును మాత్రం తీసుకోవాలి. – ఇప్పుడు ఒక మందపాటి గిన్నెలో బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి తక్కువ మంట మీద కరిగించాలి. బెల్లం పూర్తిగా కరిగాక, దానిని వడకట్టుకోవాలి. –ఇప్పుడు వడకట్టిన బెల్లం పాకాన్ని మళ్లీ పొయ్యి మీద పెట్టి అందులో ఉడికించి పెట్టుకున్న శనగపప్పు ముద్దను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గరిటెతో మెదుపుతూ ఉండాలి. మిశ్రమం గిన్నె అంచుల నుండి విడివడి, ముద్దలా తయారవుతున్నప్పుడు అందులో పచ్చి కొబ్బరి తురుము, యాలకుల పొడి, నెయ్యి వేసి బాగా కలిపి స్టవ్ ఆపేయాలి. –ఈ పూర్ణం మిశ్రమాన్ని ఒక పళ్లెంలోకి తీసుకుని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత ఇది మరింత గట్టిపడుతుంది. ఇప్పుడు చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని మిశ్రమాన్ని చిన్న చిన్న నిమ్మకాయ సైజు ఉండలుగా చేసుకోవాలి. –ఇప్పుడు నానిన బియ్యం,మినపప్పులోని నీళ్లు వంపేసి, గ్రైండర్ లో ముందుగా మినపప్పును వేసి కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ మెత్తగా, వెన్నలా రుబ్బుకోవాలి. తర్వాత బియ్యాన్ని కూడా వేసి దోశ పిండి కంటే కొంచెం గట్టిగా, జారేలా రుబ్బుకోవాలి. –రుబ్బిన రెండు పిండిలను ఒక గిన్నెలో వేసి, చిటికెడు ఉప్పు, ఒక టీస్పూన్ పంచదార వేసి బాగా కలపాలి. పిండి మరీ పలచగా ఉండకూడదు, మరీ గట్టిగా ఉండకూడదు. పూర్ణం ఉండకు పిండి బాగా పట్టేలా ఉండాలి. ఈ పిండిని కనీసం 2–3 గంటలు నాననిస్తే బూరెలు మృదువుగా వస్తాయి. –ఇప్పుడు ఒక బాండీలో నూనె పోసి మీడియం మంట మీద వేడిచేయాలి. నూనె మరీ ఎక్కువగా కాగకూడదు. –ముందుగా సిద్ధం చేసుకున్న పూర్ణం ఉండలను ఒక్కొక్కటిగా తీసుకుని రెడీ చేసుకున్న పిండిలో పూర్తిగా మునిగేలా ముంచి వేడెక్కిన నూనెలో వదలాలి. –ఒక నిమిషం తర్వాత, గరిటెతో మెల్లగా తిప్పుతూ అన్ని వైపులా బంగారు గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి. –వేగిన బూరెలను నూనె నుండి తీసి టిష్యూ పేపర్ పై వేస్తే అదనపు నూనె పీల్చుకుంటుంది. అంతే పూర్ణం బూరెలు రెడీ.

## అన్నం, పెరుగన్నం, పరాటా.. దేనికైనా అదుర్స్ అనిపించే ఉల్లిపాయ ఊరగాయ



ఉల్లిపాయ ఊరగాయ తయారీకి కావలసిన పదార్థాలు సాంబారు ఉల్లిపాయలు– 500 గ్రాములు ఆవాల నూనె – 1 కప్పు ఆవాలు – 2 చెంచాలు మెంతులు – 1 చెంచా సోంపు గింజలు – 2 చెంచాలు పసుపు పొడి – 1 చెంచా ఎర్ర కారం – 2 చెంచాలు ఉప్పు – రుచికి సరిపడా వెనిగర్ – 2 చెంచాలు నిమ్మరసం – 2 చెంచాలు తయారీ విధానం

–ముందుగా ఉల్లిపాయల పొట్టు తీసి శుభ్రంగా కడగాలి. ఉల్లిపాయలు మరీ చిన్నగా ఉంటే అలాగే ఉంచేయండి, కొంచెం పెద్దగా ఉంటే సగానికి కోయండి. ఇప్పుడు వాటిపై చుక్క నీరు కూడా లేకుండా శుభ్రమైన గుడ్డతో పూర్తిగా ఆరబెట్టాలి.

–ఇప్పుడు ఒక చిన్న బాండీలో ఆవాలు, మెంతులు, సోంపు వేసి చిటపటలాడుతూ మంచి సువాసన వచ్చే వరకు సన్నని సెగ మీద వేయించుకోవాలి. ఆ తర్వాత వాటిని పూర్తిగా చల్లారనిచ్చి, మిక్సీలో బరకగా పొడి చేసుకోవాలి. –ఇప్పుడు మరో బాండీలో ఆవాల నూనె పోసి పచ్చి వాసన పోయే దాకా వేడి చేశాక గ్యాస్ ఆపి, నూనెను గోరువెచ్చగా అయ్యేంత వరకు చల్లారనివ్వాలి. –ఇప్పుడు పొడిగా ఆరబెట్టుకున్న ఉల్లిపాయలను ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోండి. వాటిపై మనం సిద్ధం చేసుకున్న మసాలా పొడి, పసుపు, కారం, రుచికి సరిపడా ఉప్పు చల్లండి. వెనిగర్, నిమ్మరసం కూడా వేసి, ప్రతి ఉల్లిపాయ ముక్కకు మసాలా పట్టేలా బాగా కలపండి. – చివరగా గోరువెచ్చగా ఉన్న ఆవాల నూనెను ఉల్లిపాయ మిశ్రమంలో పోసి మరోసారి బాగా కలపండి. – ఇప్పుడు శుభ్రమైన, పొడి గాజు సీసాలో ఈ ఊరగాయను నింపండి. ఉల్లిపాయలు పూర్తిగా నూనెలో మునిగి ఉండేలా చూసుకోండి. –ఈ సీసాను రెండు లేదా మూడు రోజుల పాటు మంచి ఎండలో ఉంచాలి. ఇలా చేయడం వల్ల ఉల్లిపాయ ముక్కలు మెత్తబడి, మసాలాల రుచులన్నీ చక్కగా పీల్చుకుని ఊరగాయ అద్భుతంగా తయారవుతుంది. అంతే నోరూరించే, ఘుమఘుమలాడే ఉల్లిపాయ ఊరగాయ రెడీ.

## కరివేపాకు పొంగల్..



కావలసిన పదార్థాలు బియ్యం – 1 కప్పు పెసరపప్పు – అర కప్పు నీళ్లు – నాలుగున్నర కప్పులు ఉప్పు – రుచికి సరిపడా పసుపు – పావు టీస్పూన్ తాజా కరివేపాకు – 2 కప్పులు మిరియాలు – 1 టీస్పూన్ జీలకర్ర – 1 టీస్పూన్ పచ్చిమిర్చి – 2 చింతపండు – చిన్న నిమ్మకాయంత నెయ్యి లేదా నూనె – 1 టీస్పూన్ నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు ఆవాలు – అర టీస్పూన్ జీలకర్ర – అర టీస్పూన్ మిరియాలు – అర టీస్పూన్ ఇంగువ – చిటికెడు జీడిపప్పు – 10–12 అల్లం తురుము – 1 అంగుళం ముక్క

తయారీ విధానం –ముందుగా బియ్యం, పెసరపప్పును శుభ్రంగా కడిగి కనీసం 20–30 నిమిషాల పాటు నానబెట్టాలి. –ఇప్పుడు స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేశాక మిరియాలు, జీలకర్ర వేసి అవి చిటపటలాడే వరకు తక్కువ మంట మీద వేయించాలి. –ఇప్పుడు అందులో బాగా కడిగి ఆరబెట్టిన కరివేపాకు, పచ్చిమిర్చి వేయాలి. కరివేపాకులోని తేమ పోయి, కొద్దిగా కరకరలాడే వరకు 2–3 నిమిషాల పాటు వేయించి స్టవ్ ఆపేసి ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. –ఇప్పుడు మిక్సీ గిన్నెలో దీనికి చింతపండు, కొద్దిగా ఉప్పు, అవసరమైతే రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు కలిపి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు ప్రెషర్ కుక్కర్ లో నానబెట్టిన బియ్యం, పెసరపప్పు,నాలుగున్నర కప్పుల నీళ్లు, పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపి మూత పెట్టి మీడియం మంట మీద 4–5 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. –ఆవిరి పూర్తిగా పోయిన తర్వాత మూత తీయాలి. పొంగల్ మెత్తగా, జారుడుగా ఉండాలి. అవసరమైతే కొద్దిగా వేడి నీళ్లు కలిపి సర్దుబాటు చేసుకోవచ్చు. –ఉడికిన పొంగల్ లో మనం ముందుగా సిద్ధం చేసుకున్న కరివేపాకు పేస్ట్ ను వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. ఈ దశలో పొంగల్ ముదురు ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. –ఇప్పుడు ఒక చిన్న పాన్ లో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి కరిగాక, ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వాలి. ఇప్పుడు జీడిపప్పు వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి. ఆ తర్వాత దంచిన మిరియాలు, అల్లం తురుము, ఇంగువ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. –రెడీ అయిన తాలింపుని పొంగల్ లో వేసి కలిపి మూత పెట్టి ఒక రెండు నిమిషాల పాటు దమ్మువనివ్వాలి. దీనివల్ల నెయ్యి, తాలింపు సువాసనలు పొంగల్ కు బాగా పడతాయి. –అంతే ఘుమఘుమలాడే, ఆరోగ్యకరమైన కరివేపాకు పొంగల్ రెడీ. కొబ్బరి పచ్చడితో కరివేపాకు పొంగల్ తింటుంటే ఆ అనుభూతి మాటల్లో వర్ణించలేరు.

# సినిమా న్యూస్



## ఫోటో దిగితే పెళ్లి చేసేస్తారా? పెళ్లి రూమర్లపై త్రిష అసహనం



హీరోయిన్ త్రిష కృష్ణన్ కు ఉన్న క్రేజ్ గురించి కొత్తగా చెప్పనక్కర్లేదు. దాదాపు 20 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో ఉన్న త్రిష ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో సమానంగా పోటీ పడి, విభిన్న పాత్రలతో ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ఇప్పటికీ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్న త్రిష నాలుగు పదుల వయసు దాటినా ఇంకా పెళ్లి చేసుకోలేదు. త్రిష పెళ్లిపై కొన్నాళ్లుగా రూమర్లు  త్రిష ఇప్పటికీ పెళ్లి చేసుకోకపోవడంతో ఎప్పటికప్పుడు ఆమె పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలొస్తూనే ఉంటుండగా, ఈ మధ్య ఆ వార్తలు మరీ ఎక్కువయ్యాయి. త్రిష ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని, త్వరలోనే అతన్ని పెళ్లి చేసుకోబోతుందని అంతేకాకుండా త్రిష రాజకీయాల్లోకి కూడా వస్తుందని వార్తలొస్తున్న నేపథ్యంలో ఈ వార్తలపై త్రిష రియాక్ట్ అయ్యారు. ఇలాంటివి చూస్తుంటే అసహ్యంగా ఉంది తన పెళ్లి, రాజకీయ అరంగేట్రం గురించి వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని త్రిష క్లారిటీ ఇచ్చారు. ఫ్రెండ్స్ తో దిగిన ఫోటోలను వేరేలా భావించి, దానికి అవాస్తవ కథనాలను జోడించి ప్రచారం చేస్తున్నారని, నేను ఎవరితో ఫోటో దిగితే వారితో పెళ్లి జరిగినట్టేనా? ఇంకా ఎంతమందితో నా పెళ్లి చేస్తారంటూ అసహనం వ్యక్తం చేసిన త్రిష, ఇలాంటి వార్తలు చూసి తనకు అసహ్యమేస్తుందని, ఆధారాలు లేని వార్తల ప్రచారాన్ని వెంటనే ఆపాలని త్రిష హెచ్చరించారు. పెళ్లి వార్తలపై స్వయంగా త్రిష క్లారిటీ ఇవ్వడంతో ఇప్పటికైనా ఈ రూమర్లు ఆగుతాయేమో చూడాలి. ఇక అమ్మడి కెరీర్ విషయానికొస్తే త్రిష చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలోకి రీఎంట్రీ ఇస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న విశ్వంభర మూవీలో త్రిష హీరోయిన్ గా నటిస్తున్నారు. సుమారు రూ.150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫాంటసీ మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మతి పోగొట్టే అందంతో ముద్దుగుమ్మ

లవ్లీ సినిమాతో 2012లో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన హీరోయిన్ శాన్వి ఆ సమయంలోనే లవ్లీ బ్యూటీ అనిపించుకుంది. ఆ సమయంలో శాన్వి కచ్చితంగా టాలీవుడ్‌లో పెద్ద హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుంది అని అంతా భావించారు. అయితే స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ రాకపోవడంతో తెలుగులో మీడియం రేంజ్ హీరోయిన్‌గా నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం కావడంతో దశాబ్ద కాలంగా ఈ అమ్మడు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ తెలుగులో కాకున్నా ఇతర భాషల్లో సినిమాల్లో నటించడం ద్వారా శాన్వి ఇండస్ట్రీలో తన యొక్క ఉనికి చాటుకుంటూ వస్తుంది. సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే ఫోటోలు వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూనే ఉన్నాం.

శాన్వి హీరోయిన్‌గా ఎంట్రీ... మలయాళం, కన్నడం, మరాఠి సినిమాల్లోనూ నటించడం ద్వారా శాన్వి ప్రేక్షకులను అలరిస్తూ ఉంది. ఇంత అందంగా ఉన్న శాన్వి తెలుగులో సినిమాలు చేయక పోవడం విడ్డూరంగా ఉందని, ఆమెకు ఎందుకు ఆఫర్లు రావడం లేదో అర్థం కావడం లేదు అంటూ సోషల్ మీడియాలో ఇలాంటి ఫోటోలు చూసిన వారు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగులో ఇప్పుడు కాకున్నా ఆమె కాస్త గట్టిగా ట్రై చేస్తే తప్పకుండా ముందు ముందు ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. శాన్వి ఇండస్ట్రీలోకి వచ్చి ఇన్నాళ్లు అయినా ఇప్పటికీ చాలా అందంగా ఉందని నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటారు. అందుకు తగ్గట్లుగానే తాజా ఫోటో షూట్‌తో శాన్వి మతి పోగొడుతోంది. బ్లాక్ అండ్ వైట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు మరోసారి వైరల్ అవుతోంది. టాలీవుడ్‌లో లవ్లీ సినిమాతో... దాదాపుగా 15 లక్షల మంది ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శాన్వి రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను, వీడియోలను షేర్ చేస్తూ ఉంది. ఈ అమ్మడు తన అందమైన ఫోటోలతో ఎప్పటికప్పుడు తన ఫాలోవర్స్‌కి వినోదాన్ని పంచుతుంది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందమైన ఫోటోలు షేర్ చేసింది. థైస్ అందాలను చూపిస్తూ శాన్వి ఇచ్చిన ఫోజ్ లు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సాధారణంగా ఎవరికి అయినా వయసు పెరుగుతూ ఉంటే అందం తగ్గుతూ ఉంటుంది. కానీ శాన్వి విషయంలో అది రివర్స్ అవుతుందా అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శాన్వి చాలా అందంగా ఉందని, ఆమె యొక్క అందంతో మతి పోగొడుతోంది అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలు షేర్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తున్నారు.



ఆకట్టుకునే అందం, అందుకు తగ్గట్లుగా ఫోటో ఫోజ్‌లు ఇచ్చిన శాన్వి చూపు తిప్పనివ్వడం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

కన్నడ సినిమా ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జన్మించిన ఈఅమ్మడు కన్నడ సినిమా నటిగా సెటిల్ అయింది. 1993 డిసెంబర్ 8న జన్మించిన శాన్వి చిల్డ్రన్ విద్యను పూర్తి చేసింది. ముంబైలోని ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. శాన్వి కి అక్క ఉన్నారు. ఆమె పేరు విదిషా. ఆమె కూడా నటి అనే విషయం తెల్సిందే. తెలుగు లో 2012లో బి జయ దర్శకత్వంలో వచ్చిన లవ్లీ సినిమా ద్వారా ఇండస్ట్రీకి శాన్వి పరిచయం అయింది. అంతకు ముందు వరకు మోడల్‌గా శాన్వి కనిపిస్తూ వచ్చింది. ఫ్యాషన్ డిజైనింగ్ వైపు అడుగులు వేస్తూ ఉన్న సమయంలోనే ఈమెకు సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేయడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది, కానీ స్టార్‌డం మాత్రం కన్నడ సినిమా ఇండస్ట్రీలో దక్కింది. టాలీవుడ్‌లో మంచి సినిమా ఆఫర్ కోసం వెయిట్ చేస్తున్నట్లు ఈమె చెప్పుకొచ్చింది.

## సంచలన వెబ్ సిరీస్ లో తమన్నా-కాజల్!



మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అతిది రావు హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్ ఇలా బాలీవుడ్ భామలందర్నీ ఒకే ఫ్రేమ్ లో %-%హీరామండి: ది డైమండ్ బజార్%-% లో సంజయ్ లీలా భన్సాలీ ఎంత అందంగా..అద్భుతంగా ఆవిష్కరిం చాడో చెప్పాల్సిన పనిలేదు. తొలి భాగం సీజన్ లో ఒక్కో పాత్ర ఒక్కో ఆణిముత్యంలా హైలైట్ అయింది. అందాల తారలంతా ఆ కథలో మహారాణుల్లా అలరించారు. ఓ పాత కథని సంజయ్ చెప్పడంతో ఇప్పటి జనరేషన్ కి కనెక్ట్ అవుతుందా? లేదా? అని రిలీజ్ కు ముందు ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ రిలీజ్ అయిన తర్వాత ఫలితం అన్నింటిని పటా పంచల్ చేసింది. తన కళా ఖండంతో ప్రేక్షకుల్ని ఓ సరికొత్త ప్రపంచంలో విహరించేలా చేసాడు సంజయ్. తాజాగా ఇప్పుడీ సిరీస్ కు సీక్వెల్ కూడా ముస్తాబవుతుంది. మరికొన్ని రోజుల్లో సీక్వెల్ పట్టాలెక్కుతుందని రచయితల్లో ఒకరైన విభుపూరి తెలిపారు. ప్రస్తుతం సీక్వెల్ స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే షూటింగ్ కి సంబంధించిన వివరాలు తెలియజేస్తాం అన్నారు. సీక్వెల్ లో యధావిధిగా పాత పాత్రలు కొనసాగుతాయి. అయితే వాటితో పాటు, మరికొన్ని కొత్త పాత్రలు యాడ్ కానున్నాయి.  సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా%-% హీరామండి%-% కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు.  సౌత్ మార్కెట్ కోసమా? ఈ నేపథ్యంలో రెండు పాత్రలకు సౌత్ లో ఎంతో ఫేమస్ అయిన మిల్కీబ్యూటీ తమన్నా, చందమామ కాజల్ అగర్వాల్ ను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఆ రెండు పాత్రలు కూడా తొలి భాగం పాత్రలకు ధీటుగా మలుస్తారనే ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకించి వీరిదర్నీ ఎంపిక చేసుకోవడానికి ఓ కారణం కూడా వినిపిస్తోంది. సౌత్ లో మరింతగా%-% హీరామండి%-% కనెక్ట్ అవ్వాలంటే కాజల్, తమన్నా లాంటి వారి సహకారం అవసరమని మేకర్స్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ పరంగా ఇద్దరు సీక్వెల్ కు ప్లస్ అవుతారు.  ఆ భామలకు తగ్గ నటీమణులే: ఇద్దర్నీ కూడా ఆ పాత్రలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గానూ సంజయ్ భావిస్తున్నాడుట. ఇప్పటికే సౌత్ లో తమన్నా, కాజల్ అగర్వాల్ నటులుగా ఎగ్జిట్ అయ్యారు. అప్పుడప్పుడు అవకాశాలు వస్తే నటించడం తప్ప! మునుపటిలా ప్రయాణం చేయడం లేదు. ఇలాంటి తరుణంలో హీరామండి లాంటి సిరీస్ లో ఛాన్స్ అంటే గొప్ప అవకాశంగానే భావించొచ్చు. ఇలాంటి సిరీస్ లు వాళ్ల కెరీర్ కు ఎంతో దోహదం చేస్తాయి. హీరోయిన్లగా, ఐటం భామలగా కోలీవుడ్ సహా టాలీవుడ్ లోనూ సత్తా చాటారు. కాజల్ వయసు ఇప్పటికే 40 దాటగా, తమన్నా 35 క్రాస్ చేసింది. %-%హీరామండి%-%లో ఇప్పటికే భాగమైన వారి వయసు కూడా 35 నుంచి 40 ఏళ్లు పైబడిన వారే. వారందరికీ తమన్నా, కాజల్ సరితూగే నటులే.

## రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' మేనియా.. పెరుగుతున్న వసూళ్లు!




'నేషనల్ క్రష్' రష్మిక మందన్న ఈమధ్య కాలంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలను అందుకుంటున్న విషయం తెలిసిందే. పుష్పతో శ్రీవల్లి గా పాన్ ఇండియా క్రేజ్ ని అందుకున్న ఆమె అ తరువాత ఆనిమల్, ఛావా సినిమాలతో మరింత గుర్తింపు అందుకుంది. ఇక రీసెంట్ గా ఆమె ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'ది గర్ల్‌ఫ్రెండ్' కూడా మంచి టాక్ ని సొంతం చేసుకుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాపై ముందు నుంచీ మంచి అంచనాలు ఉన్నాయి. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ (అల్లు అరవింద్) సమర్పించడం, హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించడంతో సినిమాకు పాజిటివ్ వైబ్ క్రియేట్ అయింది. ఈ నెల 7వ తేదీన థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు దక్కాయి. ఇది కేవలం రొటీన్ ప్రేమకథ కాకుండా, ఒక బలమైన సందేశంతో కూడిన "ఇంటెన్స్ రిలేషన్‌షిప్ డ్రామా" కావడంతో ఆడియన్స్‌కు బాగా కనెక్ట్ అయింది. విడుదలైన రోజు నుంచి బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి వసూళ్లను రాబడుతోంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell  : 8333818121,Email: akankshanewsdaily@gmail.com